విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, సెప్టెంబరు 2025

టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయండి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: జిల్లాలో టమోటా ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కక్కలపల్లి టమోటా మార్కెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అనంతపురం జిల్లాలో ఎక్కువ శాతం రైతులు టమోటా పైన ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక, పంటకు పెట్టిన పెట్టుబడులు కూడా సరిగా రాలేని పరిస్థితి నేడు దాపురుంచిందన్నారు.పండిన పంటను మార్కెట్లోకి తీసుకొనివస్తే మార్కెట్ యాజమానుని దళారులు కుమ్మకై రైతును మోసం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా దళారులు అందరు కుమ్మకై సిండికేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. టమోటా పంటకు ఇక్కడ ఏ విధమైనటువంటి టమోటాలు కొనే ఫ్యాక్టరీలు గానీ లేవన్నారు. గత కొంతకాలం నుంచి కూడా అనంతపురం జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రకరకాల పద్ధతుల్లో ప్రభుత్వానికి తెలియజేసిన ప్పటికీ గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా రైతులపైన ప్రేమ చూపిస్తున్నట్టు నటించడమే గానీ జిల్లాలో ఒక్క జ్యూస్ ఫ్యాక్టరీని కూడా ఏర్పాటు చేయడంలో విఫలం చెందుతున్నాయన్నారు. ఇక్కడ పండిస్తున్న టమోటాలు కర్ణాటక తెలంగాణ అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు అధిక మొత్తంలో ఎగుమతులు అవుతున్నప్పటికీ రైతులకు ఏమాత్రం కూడా గిట్టుబాటు ధర లభించడం లేదంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని జిల్లాలో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్యలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ జి.శ్రీకాంత్, సిపిఐ అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, రెడ్డప్ప, అక్కులన్న, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-యాడికి : అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండలంలోని కదరగుట్టపల్లి గ్రామంలో అరటితోటను జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు ఎద్దుల సూర్య నారాయణరెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్య నారాయణరెడ్డి, వెంకటరాముడుయాదవ్. మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు వేలాది ఎకరాల్లో అరటి తోటలను సాగు చేశారు... కానీ అరటి కోతకొచ్చే సమయంలో రూ.10వేలలోపు రేటు అమాంతంగా తగ్గించడం మొత్తం దళారుల చేతుల్లోనే వ్యాపారం అంతా కనుసన్నలలోనే జరుగుతున్నందున రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు. కనీసం అరటి టన్ను రూ.20 వేలు ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించాలని.. లేదంటే అప్పుల పాలవుతారని పేర్కొకన్నారు. కావున ప్రభుత్వం వెంటనే అరటి రైతులకు మద్దతు ధరతో కొనుగోలు చేయాలి హార్టికల్చర్ అధికారులు, రైతుల తోటల దగ్గర పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వాలని, రైతులకు సబ్సిడీలు అందించి అరటి తోటలతో పాటు పండ్లతోటలు కూడా ప్రోత్సాహకాలు అందించాలని, బీడు భూములను హార్టికల్చర్ ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు హుస్సేన్‌పీరా, పట్టణ కార్యదర్శి రంగనాయకులు, సుధాకర్ గౌడ్, ఆది రంగారెడ్డి, బద్దెల రామాంజనే యులు, ఎం.రంగస్వామి, పటాన్ హాజీవలి షేక్షావలి, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీతోనే సమాజంలో గుర్తింపు

విశాలాంధ్ర-రాప్తాడు : స్త్రీతోనే సమాజంలో కుటుంబానికి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని ఐసీడీఎస్ పీడీ నాగమణి అన్నారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ స్త్రీల ఆరోగ్యం, శ్రేయస్సు, బలమైన, శక్తివంతమైన కుటుంబానికి పునాది అన్నారు. కుటుంబము, సమాజంలోని స్త్రీలు, యువతులు పిల్లల కోసము క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పోషకా హారం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. సమతుల్య ఆహారం, టీకాలు, మానసిక శుభ్రత రోజు వారి జీవితంలో అలవాటుగా చేసుకోవాలన్నారు. ప్రతి స్త్రీ ఆరోగ్యంగా, ధైర్యంగా, శక్తివంతంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. 100 మందికి మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఓ భానురేఖ, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాలు, స్టేట్ అబ్జర్వర్, జోనల్ మలేరియా అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎంపీఆర్ డ్యాంకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్

విశాలాంధ్ర-గార్లదిన్నె: మండలంలోని ఎన్టీఆర్ మతులు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కామ్రేడ్ ప్రసాద్ భవనం సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రీనాథ్ చౌదరి మాట్లాడుతూ ఎంపీఆర్ డ్యాం గేట్లు చాలా కాలంగా పనికి రాకపోవడం వల్ల నీటి లీకేజీలు జరుగుతున్నాయని, డ్యాం వద్ద సరైన మరమ్మత్తులు జరగకపోవడం వల్ల ఎప్పటికప్పుడు ప్రమాద పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. రైతులకు అవసరమైన సీజనల్ నీటి విడుదలలో ఆలస్యం జరుగుతోందని, ఫలితంగా పంటలు దెబ్బతింటున్నాయని, డ్యాం వద్ద భద్రతా చర్యలు అలర్ట్ సిస్టమ్, హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నామంటూ చెప్పినా, వాస్తవానికి పనులు జరగడం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉన్నా కనీసం డ్యాం మరమ్మత్తుల కోసం నిధులు తీసుకొని రావడం లేదన్నారు. నీటి వినియోగ దారుల సంఘాలు ఎందుకు ఉన్నాయో వారికే తెలియాలన్నారు. కనీసం ఎక్కడ నీరు వృధా అవుతున్న విషయం కూడా వారికి తెలియడం లేదని,రాబోయే వర్షాకాలంలో గేట్లు సరిగా పనిచేయకపోతే, ప్రాజెక్టు పరిధిలో వరద ప్రమాదాలు తప్పవన్నారు. వెంటనే డ్యాం గేట్లకు శాశ్వత మరమ్మత్తులు చేయాలని, కేటాయించిన నిధుల వినియోగంపై ప్రజలకు పూర్తి లెక్కలు చెప్పాలని, నీటి విడుదలలో పారదర్శకత ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండీ రాముడు, శింగనమల మండల కార్యదర్శి మధుయాదవ్, మండల సహాయ కార్యదర్శి వన్నూరు స్వామి, రైతు సంఘం నాయకులు డ్యాం కిష్ట, ఇల్లూరు నల్లప్ప, శంకర్ పాల్గొన్నారు.

30 శాతం ఐఆర్‌కై ఎస్‌టీయూ పోరాటం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : ఉపాధ్యాయులు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు 30శాతం ఐఆర్ తక్షణమే ప్రకటించాలని ఎస్‌టీయూ ఆధ్వర్యంలో చేపట్టే పోరాటానికి సంఘాలకు అతీతంగా కలిసి రావాలని జిల్లా ఎస్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పామిడి మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎస్‌టీయూ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ-సభ్యత్వ స్వీకరణ అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల దీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్జిత శెలవుల నగదు బకాయిలు చెల్లించాలని, డీఏలు విడుదల చేయాలని, పిఆర్‌సి ఆలస్యం అవుతున్న సందర్భంగా తక్షణమే ఐఆర్ ప్రకటించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఖాళీలు, జూన్, జులై, ఆగస్టులలో పాఠశాలలో అడ్మిషన్లు జరిగిన సందర్భంగా పిల్లల సంఖ్యకు అనుగుణంగా క్లస్టర్‌లో ఉన్న ఉపాధ్యాయులకు జిల్లాలోని అన్ని యాజమాన్యాలలో ముందుగా శాశ్వత ప్రాతిపదికన స్థానాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా నాయకులు నాగభూషణ, పామిడి మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల నాయకులు నర్సింహారెడ్డి, వాసుదేవ, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ప్రపంచపు తొలి వాస్తు శిల్పి సృష్టికర్తగా పేరొందిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఉదయం స్థానిక అనంతపురం నగరం గుత్తి రోడ్డు లోని శ్రీ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది గురు ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , జడ్పీ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్, వీర శైవ లింగాయత్ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, డిఆర్ఓ మలోలా, ఆలయ చైర్మన్ మౌళి ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేవ శిల్పిఅయిన విశ్వకర్మ ఎంతో గొప్ప శిల్పి అని, సకల సృష్టికి మూల కారణమైన దేవశిల్పి, శిల్ప శాస్త్ర, ఇంజనీరింగ్, నిర్మాణ రంగాలకు ప్రేరణ అయిన శ్రీ విశ్వకర్మభగవానుని జయంతి వేడుకలను నేడు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలోపేతం

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు గుంతకల్ ఇన్చార్జి గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈ కార్యక్రమం డాక్టర్ గంగాధర్ అధ్యక్షతన జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకమైన కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2025 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని అన్నారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ ఉంటే కుటుంబం బలోపేతం అవుతుందన్నారు. సామాజిక అవగాహన పెంపుదల కోసం మహిళలకు ఉచిత ఆరోగ్య పరిరక్షణలో వైద్య సేవలు పోషక ఆహారాలు సూచనలు ఆరోగ్య సదస్సులు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ హిమబిందు, వార్డ్ కౌన్సిలర్ విద్యారాన్ని వార్డ్ కౌన్సిలర్ విద్యా రాణి, టిడిపి సీనియర్ నాయకులు బండారు ఆనంద్, 33 వ వార్డు ఇంచార్జ్ కేఎల్ శ్రీనివాసులు డాక్టర్స్ అరుణ, జ్యోతి, సీఈఓ వేణుగోపాల్, మోహన్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఎర్రగుంట గ్రామంలోని డాక్టర్ మల్లీశ్వరి సౌందర్య వారి ఆధ్వర్యంలో మహిళా సంపూర్ణ ఆరోగ్యం కోసం స్వస్త్ నారి శక్తి పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం) ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించామని ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ డాక్టర్లు తెలిపారు. ప్రతిరోజు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాలలో వైద్య నిపుణులు పారామెడికల్ సిబ్బంది పాల్గొని మహిళలకు గుండె జబ్బులు, మధుమేహం, నోటిలో అల్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, మహిళల స్కానింగ్, రక్తపోటు, కిషోర్ బాలికల ఆరోగ్య సేవలు, పుట్టిన బిడ్డ నుంచి 12 నెలల వరకు ఏఐటికాలు వేయించుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలకై రెఫరల్ సేవలను అందిస్తారన్నారు. కిశోర బాలికలలో రక్తహీనత గురించి తగిన చికిత్సలు చేయడం వివరించారు.

క్రీడాకారులకు అభినందన

విశాలాంధ్ర- ఉరవకొండ : చిన్నహెూతురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్, పాఠశాల సిబ్బంది బుధవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఆర్డిటి క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన అండర్ 14 రగ్బీ పోటీలో సి.అనిత, బి.శ్రీసూర్య ఎంపిక కాగా అండర్ 19 రగ్బీలో సి.వైష్ణవి, మల్లి, మురారిలు ఎంపికయ్యారన్నారు. వీరు కర్నూలు, అనంతపూర్ లో జరిగే స్టేట్ మీట్‌లో పాల్గొంటారని తెలిపారు.

పార్టీ కోసం పని చేయడానికి పదవులు అక్కరలేదు

విశాలాంధ్ర-పామిడి : మెగాస్టార్ కుటుంబాన్ని నమ్ముకుని కొన్ని సంవత్సరాల నుండి మెగాస్టార్ కుటుంబం కోసం పనిచేస్తున్న చిరంజీవి రాష్ట్ర యువత అధ్యక్షుడు స్వచ్ఛ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవి కుమార్‌ని బుధవారం పామిడి మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం మీరు కొన్ని సంవత్సరాల నుంచి పని చేసినందుకు పార్టీ గుర్తింపు ఇచ్చి పదవి అప్పజెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ భవాని రవికుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తే పార్టీ ఖచ్చితంగా పార్టీ ఎవరినైనా గుర్తించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వద్దే రాము,కత్రిమల సుబ్బు,లాయర్ సతీష్, లాలు, షేక్షావలి,వద్దే రవి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో జబ్బుల బారిన పడి ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాల్లన్నదే నా ఆశయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం ప్రజావేదిక వద్ద స్థానిక టీడీపీ నాయకులు, సీనియర్ పార్టీ నాయకులతో కలసి సీఎంఆర్ఎఫ్ 26 మందికి రూ.29 లక్షల చెక్కులను అందించారు.

రెగ్యులరైజ్ చేయాలి

విశాలాంధ్ర-తాడిపత్రి : పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ కార్మికులు విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మూడవ రోజు నిరసన కొనసాగించారు. ఈపియఫ్ టు జీపీయఫ్ వెంటనే అమలు చేయాలని, కొత్త సర్వీస్ రూల్స్ వెంటనే నిలిపివేయాలన్నారు. కాంట్రాక్టర్ కార్మికులను రెగ్యులర్ చెయ్యాలని, గ్రేడ్ -2 జేఎల్ఎంలకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలోని ఆదర్శ పాఠశాల చదువుతున్న క్రీడాకారులు ఈనెల 12 13వ తేదీలో తూర్పుగోదావరి జిల్లా మండపేట లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.సుప్రియ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈమె అక్టోబర్లో ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుంది ఈనెల 15వ తేదీన ఆర్డిటి క్రీడా ప్రాంగణంలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలలో ఎస్.స్వాతి, ఎన్.అమూల్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్ జి.శ్రీరాములు, పీఈటి జబీసలాం ఉపాధ్యాయులు అభినందించారు

అర్హులందరికీ స్మార్ట్ కార్డులు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కూటమి ప్రభుత్వంలో అర్హులందరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం కంబదూరు మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కర్తనపర్తిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్, మండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపీటీసీ రాము, కరణం కిష్టప్ప , కరణం తిమ్మప్ప, ధనుంజయ, గాలి ప్రవన్న, బాగారి సురేష్, మురళి, మాధవయ్య, రామక్రిష్ణ చిన్న తిమ్మప్ప, ఓబుళప్ప, నాగేష్, సుధాకర్, రఘు, గోవిందప్ప, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-శింగనమల : తరిమెలగ్రామనివాసి షేక్ షాజాది షేక్ అక్బర్ వలి కొడుకు షేక్ అన్వర్ బాషా వివాహానికి శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. తరిమెల ఉప సర్పంచ్ పుల్లయ్య, నిదనవాడ పెద్దన్న పాల్గొన్నారు.

పోషణ మాసం ఆరోగ్య రక్షణే లక్ష్యం

విశాలాంధ్ర -నార్పల : మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యం అని సిడిపిఓ భారతి తెలిపారు. మండలంలోని బొందలవాడ సెక్టర్ పరిధిలో పప్పూరు పిహెచ్‌ఎస్సి, బొందలవాడ అంగన్వాడి సెంటర్‌లో పోషణ పౌష్టికార మాసోత్సవాలు నిర్వహించారు. బాలామృతం 7 నెలల నుంచి 3 ఏళ్ల పిల్లలకు, 6 ఏళ్ల పిల్లలకు ప్రతి రోజూ గుడ్డు అందించాలన్నారు.

ఆర్‌డీటీకి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలి

విశాలాంధ్ర-కణేకల్లు : ఆర్‌డీటీ సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏను మంజూరు చేయాలని బుధవారం కనేకల్ మండల ఆర్‌డీటీ సంస్థ అభిమానులు ర్యాలీగా వెళ్లి మండల ఆఫీసుల జెడ్పీటీసీ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో హరిజనవాడ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-విడపనకల్లు : గడేకల్లు గ్రామ సచివాలయాన్ని డివిజన్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి.విజయలక్ష్మి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వామిత్వ అనేది గ్రామాల్లోని నివాస ఆస్తులకు చట్టబద్ధమైన యాజమాన్య కార్డులను అందించే ప్రభుత్వ పథకమని,గ్రామాల్లోని ఆస్తులను మ్యాపింగ్ చేసి,ఆస్తి యజమానులకు 'హక్కుల రికార్డు' జారీ చేయడం ఈ పథకం ముఖ్యఉద్దేశమని రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో అన్నారు. డెంగీ జ్వరాలు సోకి ప్రజలు ఇబ్బందులు పడకుండా పారిశుధ్య పనులు మెరుగుపర్చాలని ఆదేశించారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై ఆద్యా రెస్టారెంట్ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మతిస్థిమితం లేని మహిళ(40-50) మృతి చెందింది. బెంగుళూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఆమె అక్కడకక్కడే చనిపోయింది. బ్లాక్ కలర్ చీర, బ్లూ జాకెట్ మృతురాలు ధరించి ఉంది. పామిడి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛ గుత్తి నిర్మిద్దాం

విశాలాంధ్ర-గుత్తి: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ గుత్తి-స్వచ్ఛ ఆంధ్రను నిర్మిద్దాం - స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను ప్రతి ఇంటింటికి పాటించేలా స్వచ్ఛ ఉత్సవాలను చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా ప్రకటనలో వెల్లడించారు. స్థానిక గుత్తి కోట కేంద్ర పురావస్తు శాఖ కార్యాలయ ప్రాంగణం, ఉరుసు ప్రాంగణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు చేపట్టి మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్‌మియా, మునిసిపల్ అధికారులు, శానిటేషన్ సెక్రెటరీలు, కార్మికులు కూడా సేవా భావంతో చీపురు పట్టి పరిశుభ్రత చేపట్టారు. పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతగా ఉండాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ భాషా, గుత్తి కోట పరిరక్షణ సమితి విజయభాస్కర్, మాకం రంగనాథ్, శానిటేషన్ సెక్రెటరీలు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు భేష్

విశాలాంధ్ర-గుంతకల్లు: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో బుధవారం ప్రారంభమైన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈ.బి.దేవి పేర్కొన్నారు. బుధవారం గుంతకల్ పట్టణంలోనే భాగ్యనగర్ అర్బన్ హెల్త్ కేంద్రంలో జరిగిన కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు. అనంతరం హెల్త్ కేంద్రంలో స్థానిక వైద్యులు, వైద్య సిబ్బంది చక్కగా వైద్య సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. స్థానిక పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, వైద్య సిబ్బంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా రాష్ట్రీయ పోషణ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం హిర్దే హల్ గ్రామంలో బుధవారం అంగన్వాడి సెంటర్‌లో రాష్ట్రీయ పోషణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆరోగ్య అలవాట్లు, అధిక బరువు, బాల్య వివాహాల నివారణ గురించి వివరించారు. పిల్లలకు జంక్ ఫుడ్ పరిచయం చేయకూడదని చెప్పారు. చక్కెర నూనె ఉప్పు మరికొన్ని పదార్థాలను స్వల్ప మోతాదులో తీసుకోవాలని చెప్పారు, ఏఎన్ఎం పార్వతి అంగన్వాడీ టీచర్ మంజుల ఆశ వర్కర్ యశోదమ్మ పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించిన చైనా బృందం

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఉన్నత విద్యలో చైనా, భారతదేశం పరస్పర భాగస్వామ్యం ఉంటుందనిచైనా రాయబార కార్యాలయం ప్రతినిధుల బృందం సభ్యులు పేర్కొన్నారు. బుధవారం జంతలూరు దగ్గర ఉన్న సెంట్రల్ యూనివర్సిటీని చైనా రాయబార కార్యాలయ ప్రత్యేక బృందం కౌన్సిలర్ శ్యాంగ్ షీయుహువా నేతృత్వంలో సాగిన పర్యటనలో జాంగ్ హైలిన్ (ఫస్ట్ సెక్రటరీ), మిస్సు సూ చెన్ ,(సెకండరీ సెక్రటరీ), ఫాంగ్ బిన్ , (తార్డు సెక్రటరీ) పాల్గొన్నారు. ఉపకులపతి ఆచార్య ఎస్.ఏ. కోరీని కలసి, విద్యలో పరస్పర సహకారం పై చర్చలు జరిపారు. విద్యార్థుల పరస్పర వినిమయం, అధ్యాపకుల వినిమయం శిక్షణ, పరస్పర సహకారం తో కోర్సుల నిర్వహణ వంటి అంశాలు చర్చించారు. చైనా భాషలో డిగ్రీ, డిప్లొమా ప్రోగ్రాంలు ప్రారంభించటం, అతిథి అధ్యాపకులు రావడం, విద్యార్థుల వినిమయం వంటి అంశాలపై చర్చించారు. అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమై చైనా దేశం, భారతదేశంతో ఉన్న సాంస్కృతిక సారూప్యతలు, అక్కడి విద్యా వ్యవస్థ, చైనా ప్రభుత్వ ఉపకారవేతన పథకం గురించి వివరించారు. ముందుగా ఉపకుల పతి ఆచార్య ఎస్.ఏ. కోరీ ప్రతినిధి బృందాన్ని పరిచయం చేశారు. అనంతరం, ప్రతినిధి బృందం నాయకుడు యాంగ్ షీయుహువా ఉపన్యసించారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3,
బంజారాహిల్స్, హైదరాబాద్-500073.

ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే 27.01.2023న నిర్మాణాత్మకముగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే "ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం" ప్రాతిపదికపై 17.10.2025 తేదీన విక్రయించబడును. ఋణగ్రహీతలు/హామీదారులు/సహరుణదారులు (1) శ్రీ రాజగోపాల్ బోయ రామప్ప గారి, చిరునామా: డోర్ నెం. 3-69, బి రాయపురం, హెచ్/ఓ. బుల్ల సముద్రం, మడకసిర (మం॥), అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303, (2) శ్రీమతి లక్ష్మమ్మ భర్త లేట్ రామప్ప, చిరునామా: డోర్ నెం. 3-106, బి. రాయపురం, హెచ్/ఓ. బుల్ల సముద్రం, మడకసిర (మం॥), అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303, (3) శ్రీ నాగరాజు బోయ రామప్పగారి, చిరునామా: డోర్ నెం. 3-71, బి రాయపురం, హెచ్/ఓ. బుల్ల సముద్రం, మడకసిర (మం॥), అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303, (4) శ్రీ శ్రీనివాసులు, చిరునామా: డోర్ నెం. 3-106, బి రాయపురం, హెచ్/ఓ. బుల్ల సముద్రం, మడకసిర (మం॥), అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303, (5) శ్రీ కరియప్ప బి తండ్రి బి రామప్ప, చిరునామా: డోర్ నెం. 14-36-బి, కోట వీధి, మడకసిర టౌన్; అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303, (6) శ్రీమతి లక్ష్మీకాంత బి, చిరునామా: డోర్ నెం. 3-72, బి రాయపురం, హెచ్/ఓ. బుల్ల సముద్రం, మడకసిర (మం॥), అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515303 వారి కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, మడకసిర బ్రాంచ్, (ఫోన్: 08493-288424, 9440888424, 9490188425) వారికి బకాయి పడిన మొత్తం TL ఖాతా నెం. 4897001600024601 క్రింద రూ. 38,24,037.59 (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ముప్పై ఏడు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) + 01.04.2025 నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తి యొక్క వివరాలు:

శ్రీ రాజగోపాల్ బోయ రామప్ప గారి కి చెందిన ఉండి ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా, మడకసిర మున్సిపాలిటీ & టౌన్, మడకసిర మున్సిపల్ పొలం పరిధి వద్ద సర్వే నెం. 251-1ఎలో ఎ. 0.98 సెంట్ల ఆస్తి విస్తీర్ణములోని నివాస స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భాస్కర్ శాస్త్రి యొక్క ఆస్తి, దక్షిణం: పూజారి లక్ష్మమ్మ యొక్క ఆస్తి, తూర్పు: మండల సర్వేయర్ మరియు ఎఫ్ఎంబి స్కెచ్ ప్రకారం దరఖాస్తుదారుడు మరియు దారఖాస్తుదారుల స్థలం భూమి నుండి వెళ్ళే బండి మార్గం తరువాత కుర్వ నాగమ్మ & సంజప్పల యొక్క ఆస్తి మరియు దక్షిణం: కసల నాగప్ప యొక్క ఆస్తి.

రిజర్వు ధర: రూ. 55,00,000.00 (రూపాయలు యాభై ఐదు లక్షలు మాత్రమే) (టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 5,50,000.00 (రూపాయలు ఐదు లక్షల యాభై వేలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది).

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ లింక్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము 17.10.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ అర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 16.10.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ అర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఏ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెం. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 15.09.2025,
ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి,
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, సెప్టెంబరు 2025

మీకు అమితమైన తెలివి ఉంటే అసెంబ్లీలో చర్చలకు రండి

- మెడికల్ కాలేజీలపై నిజం చెబితే భయమెందుకు
- జగన్‌కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్

విశాలాంధ్ర-పెనుకొండ: మీరంతా ఫుల్లు నాలెడ్జ్ కలిగిన వాళ్లే కదా... సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫొటోలు పోస్టు చేయడం, అబద్ధపు ప్రచారాలు చేయడమెందుకు... అసెంబ్లీకి రండి... యూరియా, ఉల్లి, మెడికల్ కాలేజీలు ఏ అంశంపైనైనా చర్చిద్దాం' అని జగన్ సహా వైసీపీ నాయకులకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత సవాల్ విసిరారు. తన ఫొటోను మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన 246 మంది బీసీ అభ్యర్థులు టీచర్ పోస్టులకు ఎంపిక కావడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేక విషం కక్కుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ అబద్ధాలంటూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నాడన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ నిర్వహణ. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు.

రోజా, విడదల రజనీ సహా ఎందరో వైసీపీ వలన నాయకులు టీడీపీలోనే రాజకీయ ఏబీసీడీ నేర్చుకున్న వాళ్లేనన్నారు. టీటీడీ లెటర్లు అమ్ముకున్న దెవరో నగిరి, కల్యాణదుర్గంలో ఎవరినడిగినా చెబుతారన్నారు. చెరువులను మాయం చేసి లే అవుట్లు వేసుకున్నదెవరో అందరికీ తెలుసన్నారు. మెడికల్ కాలేజీలపై నిజం చెబితే భయమెందుకని ప్రశ్నించారు. తోటి మహిళనని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఐదేళ్లలో మీ నియోజక వర్గాల్లో చేసిన అభివృద్ధిపైనా, 15 నెలల కాలంలో పెనుకొండలో తాను చేసిన అభివృద్ధిపైనా చర్చకు సిద్ధం' అని రోజాకు, ఉషశ్రీ చరణ్ కు మంత్రి సవాల్ చేశారు.

246 మంది టీచర్లగా బీసీ బిడ్డలు..

ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో బీసీ అభ్యర్థులు సత్తా చాటినట్లు మంత్రి సవిత వెల్లడించారు. 246 మంది గురువులగా ఎంపికైనట్లు తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో మెగా డీస్సీకి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు.

జనగణనలో కులగణన చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్రంలో జనాభా పాతిపదికన జనగణనలో కులగణన చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం సాయి ఆరామంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు సిపిఐ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వెనకబడిన వర్గాలను శ్రమశక్తితో సంపద సృష్టించే యంత్రాలుగా చూస్తున్నారే గాని వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈనెల 28వ తేదీ జనగణనలో కులగనన భాగంగా అన్ని బీసీ సంఘాలను కలుపుకొని సమావేశం ఏర్పాటు చేశామని.. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి,సిపిఐ పట్టణ కార్యదర్శి పల్లగొర్ల వినోద్, ధర్మవరం డివిజన్ సెక్రెటరీ మధు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, పాల్గొన్నారు.

దాడికి పాల్పడటం హేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి : బుక్కపట్నంలో డ్వాక్రా సంఘం డబ్బులు స్వాహా చేసిన అధికారులను నిలదీసేందుకు వెళ్లిన బుక్కపట్నం సిపిఐ మండల కార్యదర్శి శిక్షావలి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈఎస్ వెంకటేష్‌లపై భౌతికదారులకు పాల్పడటం హేయమైన చర్య అని సిపిఐ కార్యదర్శి జిల్లా వేమయ్య యాదవ్ విమర్శించారు. సీసీ రవీంద్ర, బుక్ కీపర్ నాగరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం సాయి ఆరామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపు సభ్యులకు సంబంధించి పెద్ద మొత్తంలో నగదు స్వాహా ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రతినెలా డ్వాక్రా గ్రూపు నగదు జమ చేసే క్రమంలో సిసి రవీంద్ర ఇతర అధికారులు పరిశీలించాల్సి ఉన్న పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటన్నారు.. కలెక్టర్, ఎస్పీ వారిపై కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలన్నారు.

మహిళల ఆరోగ్య రక్షణే దేశానికి పునాది

విశాలాంధ్ర-ధర్మవరం: మహిళల ఆరోగ్యం కాపాడడమే కుటుంబ సమాజ అభివృద్ధి లక్ష్యం అని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం మండలంలోని నిమ్మలకుంట గ్రామ పిహెచ్‌సి లో "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భారతీయ సంస్కృతిలో స్త్రీమూర్తికి ఉన్న గౌరవం ప్రపంచంలో మరెక్కడా లేదని, మహిళల ఆరోగ్యం కాపాడటంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు, మధుమేహం, కేన్సర్ వంటి వ్యాధులను నిరోధించాలంటే క్రమం తప్పకుండా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలని, ఏ వ్యాధినైనా భయపడకుండా తొలిదశలో గుర్తిస్తేనే సమర్థవంతంగా చికిత్స చేయగలమని ఆయన తెలిపారు. బయట ఆహార పదార్థాల వలన అనేక రకాల రోగాలు వస్తున్నందున, మన పాత సాంప్రదాయ ఆహార అలవాట్లను పాటించాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది, రూరల్ అధ్యక్షులు చంద్ర, నిమ్మలకుంట శ్రీనివాసులు, శినా, హరి యదవ్, పోతుకుంట రాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మార్కెట్ యాడ్ సబ్ స్టేషన్ యందు ఈనెల 18వ తేదీ గురువారం 33 కెవి లైన్లు మరమ్మత్తులు ఉన్నందున మండల పరిధిలోని గొట్లూరు, నాగులూరు మల్లేనిపల్లి తుమ్మల, తిప్పేపల్లి, అదేవిధంగా పట్టణములోని శివానగర్, శాంతినగర్, కేశవ నగర్ లకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు అని రూరల్ ఏఈ జానకి రామయ్య తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని తెలిపారు.

19న ఓట్ చోర్ గద్దే చోడ్ ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరం: జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి , పార్లమెంట్ ప్రతిపక్ష నేత, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్. షర్మిలరెడ్డి నాయకత్వంలో డీసీసీ ఇనాయతుల్లా అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన "ఓట్ చోర్ గద్దె చోడ్" కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో ఈనెల 19న శుక్రవారం విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంపర్తి పరమేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు, మిత్ర పక్షం, వామపక్ష నాయకులు అన్ని ప్రజాసంఘాలు, రాజశేఖరరెడ్డి అభిమానులు పాల్గొలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అక్రమ ఓటర్ జాబితా, అక్రమ మార్పు చేర్పులు ఏవిదంగా జరుగుతున్నాయో కేంద్రం లో బీజేపీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. అక్టోబర్ 15 వరకు ధర్మవరంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి ప్రజాస్వామ్యన్ని కాపాడాలని తెలిపారు.

మహిళా సంరక్షణ పట్ల శ్రద్ధ

విశాలాంధ్ర-ధర్మవరం : రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణం కొత్తపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, స్వస్త్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన నరేంద్ర మోడీ మరో అద్భుతమైన కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. మహిళలకు మెరుగైన వైద్య సేవలు ఉచితంగా అందుతాయి అన్నారు. ఆరోగ్యకరమైన కుటుంబాలను, బలమైన సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం సాయిబాబా దేవాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ, మంత్రి సత్యకుమార్ పేరున పూజలు నిర్వహించి, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జింకా ప్రవీణ్ మల్లికార్జున, చంద్రమౌళి, బండ్లపల్లి రాజు, రవికుమార్, మిర్యాల అంజి, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, సుద్దాల అంజి, నబిరసూల్ ,నాగ ప్రదీప్,గంజి రాజు, నాగలక్ష్మి, శారదమ్మ, మంజులా బాయి, గంగులమ్మ, విజయలక్ష్మి,ఈశ్వర్ నాయక్, చెన్నా ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్..

విశాలాంధ్ర-చిలమత్తూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా ఎదగాలని కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఉద్బోధించారు. బుధవారం చిలమత్తూరు మండలం టేకులోడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులను, త్రాగునీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లను, వంటశాలను, వండిన ఆహార పదార్థాలను, విద్యార్థుల భోజనపు గదిని, పాఠశాల ఆవరణం మైదానాలను కలియతిరిగి పాఠశాలలో గల సౌకర్యాలను పరిశీలించారు పాఠశాలల్లో విద్యా బోధనపై విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధన, ఇతర సౌకర్యాలు బాగానే ఉన్నట్లు విద్యార్థులు కలెక్టరుకు తెలిపారు. పారిశుద్ధ్యన్ని పక్కాగా అమలు పరచాలని... కళాశాల తరగతి గదులు, ఆవరణ, వంట గదులు, బాత్రూములు, టాయిలెట్లు, కళాశాల పరిసరాలన్నిం టిలో మరింత మెరుగైన పారిశుద్ధాన్ని అమలు చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జైన్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-కదిరి: కదిరి మున్సిపల్ పరిధిలోని బేరిపల్లిలోని జైన్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్,ఉప ప్రధానోపాధ్యాయులు ఫరూక్ బాషా సి.ఓ.ఓ సాగర్ తెలిపారు.బుధవారం జైన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనంతపురం ఆర్ డి టి గ్రౌండ్ లో జరుగుతున్న 69 వ జిల్లా స్కూల్ గేమ్స్, టోర్న మెంట్ పోటీలలో జైన్ పాఠశాలలో చదువున్న విద్యార్థులు అండర్ (17)ఫుట్ బాల్, కరాటే, పోటీలలో ప్రతిభను కనుపరిచి జిల్లా స్థాయిలో ప్రత్యేక ప్రతిభ కనబరిచి త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో కరాటే అండర్ 17 -74 కేజీల విభాగంలో రబ్బన్,-82 కేజీల విభాగంలో రెహన్, అండర్ 17 ఫుట్ బాల్ విభాగంలో అనస్ పాల్గొననున్నారని తెలిపారు. తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ షాకీర్, వ్యాయమ ఉపాధ్యాయులు గంగాద్రి పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఏను మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గుడిబండ: ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏని మంజూరు చేయాలని ముత్తుకూరు సర్పంచ్ జగదంబ కిష్టప్ప ఆధ్వర్యంలో తీర్మానించడం జరిగింది. ఈ మేరకు గుడిబండ మండలంలోని ముత్తుకూరు గ్రామ సచివాలయం వద్ద ముత్తుకూరు పంచాయతీకి సంబంధించిన గ్రామస్తులందరూ పంచాయతీ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ముత్తుకూరు సర్పంచ్ జగదంబ కిష్టప్ప మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఆర్ డి టి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ ని మంజూరు చేయాలని కోరారు.నేటి నుండి 23వ తేదీ వరకు మండలాల్లో ప్రజాప్ర తినిధులైన సర్పంచ్ లను, ఎంపీపీలను జడ్పిటిసిలను ఈ విషయమై కలుస్తున్నామని అందులో భాగంగానే మా పంచాయతీ గ్రామస్తులందరినీ కలిశామని వారందరూ కూడా సానుకూలంగా స్పందించారని మేము కూడా మీ వెంట నడుస్తామని.. ఇదే విధంగా మండలాల్లో కూడా సర్పంచ్‌లు, ఎంపీపీలు జడ్పీటీసీలు, సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిష్టప్ప, ముత్తుకూరు పంచాయతీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించండి

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి : జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం రాష్ట్ర ప్రెస్ చైర్మన్ అల్పాటిను ఆయన కలసి వినతిపత్రం అందజేశారు. ఇటీవలి కాలంలో కొత్తగా వందల సంఖ్యలో కొత్తగా జర్నలిజం వృత్తిలోకి ప్రవేశించారని వివరించారు. శిక్షణా తరగతులు నిర్వహించడం వల్ల కొత్తగా జర్నలిజం వృత్తిలోకి వచ్చిన వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అలాగే గత రెండు, మూడు దశాబ్దాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వారికి ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన సాంకేతికపైన, సోషల్ మీడియాపైన, డిజిటల్ మీడియాపైన తగినంత పరిజ్ఞానం, అవగాహన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూడా వివరించారు. అలాగే కొత్త జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపాలని కోరారు.

టాలెంట్ ఒలింపియాడ్‌లో ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నాగలూరు గ్రామం వద్ద వద్ద ఉన్న రూపా రాజా పిసి ఎంఆర్ పాఠశాల విద్యార్థులు ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ అకాడమీ నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఇద్దరు విద్యార్థులు నగదు బహుమతిని, 31మంది విద్యార్థులు వివిధ పతకాలు సాధించడం జరిగిందని చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. ఎక్సలెన్స్ మెడల్ 4, గోల్డ్ మెడల్ 15, సిల్వర్6 ,బ్రాంజ్ 6 మెడల్స్ సాధించారు అని తెలిపారు. అనంతరం చైర్మన్ హర్షవర్ధన్ విజేతలకు మెడల్స్ అందించి అభినందించారు. సరైన శిక్షణ విద్యార్థులకు సరైన భవిష్యత్తుని ఇస్తుందన్నారు. పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోవచ్చన్నారు. పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్ కరస్పాం డెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అగళి : బీజేపీ సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మడకశిర పార్టీ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పట్టణ సేవా పక్షోత్సవాల ఇన్చార్జ్ డాక్టర్ కెఆర్‌వి గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకి, అంబెడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ ఎస్.చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు కే.ఎస్. పురుషోత్తం మోదీ విశ్వగురు అని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నట్లు చెప్పారు. 11 సంవత్సరాల పదవీకాలంలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను విస్తరించారన్నారు. కార్యక్రమంలో కన్వీనర్స్ . బిట్ట రామలింగప్ప. ధనుంజయ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు : స్థానిక అంబేద్కర్ కూడలిలో మండల బీజేపీ ఇంచార్జ్, ఎస్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ మోడీ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కేక్ కట్ చేసి ప్రధాని మోడి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో స్వచ్చత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సేవలపై ఆరాతీసి, వైద్య సిబ్బందిని సన్మానించారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల కాళాశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు గీతా బాయిని సన్మానించారు. ఇంటర్ మీడియట్ కాలేజీ టాపర్స్ కి నరేంద్ర మోడీ పేరిట భాస్కర్ నాయక్ ప్రైజ్ మనీ అందించారు. మొదటి బహుమతి రూ.2 వేలు, రెండవ బహుమతి రూ.1500, మూడవ బహుమతి రూ.1500 అందించారు. పిల్లలకు చాక్లెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నంపల్లి రంగారెడ్డి, ఆకుతోట డాక్టర్ హరికృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నరేష్ బాబు, మండల నాయకులు పిచ్చిలి నాగప్ప పాల్గొన్నారు.

పాలు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక ప్రాథమిక వైద్యశాలలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు రోగులకు పాలు బ్రెడ్లను డాక్టర్ సోమశేఖర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకురాలు సుబ్బ రత్నమ్మ చేతుల మీదుగా పంపిణీ చేయించారు ఈ కార్యక్రమంలో నీరు గంటి వేణుగోపాల్ పవన్‌కుమార్, తొగట రవిశంకర్ మహదేవ్ మోహన్ ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, తిప్పయ్య స్వామి మనోహర్ రాజా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ ధ్యేయం

విశాలాంధ్ర-పుట్టపర్తి: మహిళలు బాలబాలికల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆర్డీవో సువర్ణ పేర్కొన్నారు. బుధవారం ఎనుములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభివాన్" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్డీవో సువర్ణకు, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, ఐసిడిఎస్ పిడి ప్రమీల పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ మహిళలకు పోషక పదార్థాలపై అవగాహన, స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య చికిత్సలు అందించడం జరుగుతోందని తెలిపారు.

బాలికల కళాశాల తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా డీఐఈఓ చెన్నకేశవులు, ఆర్జెడి సురేష్ బాబు తనిఖీ చేశారు. కళాశాలలోని పలు రికార్డులను వారు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల ప్రగతి అడిగి తెలుసుకున్నారు. బోధన విలువలు పాటించాలని తెలిపారు. ఈ సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలను సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని తెలిపారు. ప్రిన్సిపాల్ వనిత వాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 16వ తేదీన అనంతపూర్ ఆర్డిటి స్టేడియంలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్‌లో జడ్పీ.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచడం జరిగిందని హెడ్మాస్టర్ సుమన తెలిపారు. అండర్ (14) మైనస్ 24 కేజీ విభాగంలో 6 వ చదువుతున్న సి.సాహిత్య, 26 కేజీ విభాగంలో 6 వ చదువుతున్న కె.హరిక 8వ తరగతి చదువుతున్న 48 కేజీ విభాగంలో ఎన్.ధమరేశ్వరి అలానే అండర్ (17)9 వ చదువుతున్న 36 కేజీ విభాగంలో టీఎస్. సీమ కౌసర్, 9 వ తరగతి చదువుతున్న 46. కేజీ విభాగంలో కె.వైష్ణవి, అలానే 9వ చదువుతున్న ఎస్.అఖిల బాను. అండర్ (19) 45. కేజీ విభాగంలో అఖిలభాను, ఏడవ తరగతి చదువుతున్న ఎస్.రుక్సానా, 9వ తరగతి చదువుతున్న జి. సుస్మిత ,ప్రణీత, ఎం. విష్ణు శ్రీ విద్యార్థులు హెచ్చిఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం సొసైటీలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఎదుర్కోవాలంటే కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు స్పోర్ట్స్ కోటాలో కూడా 3 శాతం క్రీడారంగం ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ కరాటే అండ్ జూడో లాంటి విద్యలను నేర్చుకొని బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని తెలిపారు. టీడీపీ టౌన్ అధ్యక్షులు పరిసే సుధాకర్ నారాయణస్వామి, పి.డి సరళ, స్వరూప, విద్యార్థులు, తల్లితండ్రులు సంతోషం వ్యక్తం చేశారని కరాటే అండ్ జూడో కోచ్ ఇనాయత్ భాష, నవ్య శ్రీ తెలియజేశారు.

జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన గురుకుల పాఠశాల విద్యార్థులు..

విశాలాంధ్ర-రొళ్ల: తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జీసీసీ బొల్లారం (గుమ్మడి క్రికెట్ గ్రౌండ్)నందు స్కూల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రికెట్ టోర్నమెంట్ లో స్థానిక రోళ్ళ అంబేద్కర్ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు 15మందిలో 9మంది మన గురుకుల విద్యార్థులు పాల్గొని టోర్నమెంట్ విన్నర్ గా నిలిచారు.టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో తెలంగాణ జట్టు తో తలపడిన ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 113 పరుగులు చేసింది.114 పరుగులు టార్గెట్ తో బరిలో దిగిన తెలంగాణ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 110 పరుగులు మాత్రమే చేసింది.హోరా హోరీ గా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 3 పరుగుల తేడాతో ఆంధ్ర జట్టు విజయం సాధించింది.ఈ విజయంలో బౌలర్స్ కీలకపాత్ర పోషించారు. గెలుపొందిన విద్యార్థులు విన్నర్ కప్ అందుకుంటున్న ఏపీ కెప్టెన్ మనోహర్ మరియు వైస్ కెప్టెన్ వరుణ్ సందేశ్ వారిని మండల విద్యాధికారి ఎస్.ఎన్ శ్రీధర్ పాఠశాల కవిటి చైర్మన్ సుమ జగన్నాథ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారిని అభినందించారు.జిల్లా స్థాయిలో రాణించి,రాష్ట్ర స్థాయికి ఎంపికై జాతీయ స్థాయిలో విజయం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు గోల్ పెట్టుకుని కష్టపడి వాటిని సాధించాలని కోరారు.

దసరా ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-లేపాక్షి : దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని లేపాక్షి అలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం దుర్గా వీరభద్రాలయంలో చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రతిరోజు దసరా ఉత్సవాలలో రోజుకో అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, దేశ రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొంటే ప్రత్యేక ఆశీర్వాద మండపంలో ఆలయం తరఫున స్వాగతిస్తామన్నారు. నూతనంగా రాష్ట్ర టూరిజం డైరెక్టర్‌గా ఎన్నికైన జయప్ప ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహమూర్తి టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, బీజేపీ మండలాధ్యక్షుడు నరసింహమూర్తి జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ మాజీ ఎంపీపీ ఆనంద కుమార్ సాగునీటి సంఘం అధ్యక్షుడు సిటి అంజనేయులు సూర్య ప్రకాష్, ఆది మూర్తి, శివ శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీడీవో నరేంద్ర సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల ఎంపీడీవో నరేంద్ర కుమార్ డి ఎల్ డిఓగా డోన్‌కు పదోన్నతిపై బదిలీపై వెళ్తుండగా బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయనకు ఆత్మీయ సన్మాన సభను తహసిల్దార్ మారుతి అధ్యక్షతన ఏర్పాటు చేశారు, తహసిల్దార్ మారుతి మాట్లాడుతూ నరేంద్ర కుమార్ ఆదర్శ వంతంగా సేవలు అందించారని కొనియాడారు. అనంతరం అధికారులు, కూటమి వైసీపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు, కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, బీజేపీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ,జనసేన సంతోష్ కుమార్, ఎంపీపీ ప్రమీల మూర్తి, వైస్ ఎంపీపీ రామలక్ష్మి పాల్గొన్నారు.

మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే వేటు

విశాలాంధ్ర-పెనుకొండ: రెండు రోజుల క్రితం ఓ యువతిని సెల్ ఫోన్‌లో అసభ్యకరంగా వేధించిన మునిమడుగు వైస్ సర్పంచ్ వెంకట రెడ్డిని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు బుధవారం పార్టీ నుండి బహిష్కరించినట్లు పెనుకొండలోని మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి నాయకులు తెలిపారు. వాల్మీకి సాధికారిక రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర మాట్లాడుతూ వైసీపీ నాయకులు మహిళలు, సమాజం పట్ల గౌరవప్రదంగా ఉండాలని పేర్కొన్నారు.

మహిళల ఆరోగ్య భద్రతే లక్ష్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మహిళల ఆరోగ్యం కోసమే ప్రభుత్వం స్వస్త్ నారి నశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని ప్రభుత్వ వైద్యాధికారి సురేష్ కుమార్, రాష్ట్ర లైవ్ స్టాక్ కార్పొరేషన్ డైరెక్టర్ యశోద తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని రకాల వైద్య సేవలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, హెల్త్ సూపర్వైజర్ లింగా రామ్మోహన్, సిబ్బంది మురళి గౌడ్, సత్యవతి పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్. అన్నపూర్ణ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన స్వస్థ్ నారీ శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబాన్ని కూడా చూసుకోగలదన్నారు. అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలకు స్క్రీనింగ్ రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్. అన్నపూర్ణ, సిఎస్‌ఆర్‌ఎమ్ఓ. లక్ష్మీ రామ్ నాయక్, నర్సింగ్ సూపరింటెండెంట్ చంద్రకళ, హెడ్ నర్స్ ఓబులమ్మ పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే లక్ష్యం

విశాలాంధ్ర-రొళ్ల: మహిళల ఆరోగ్యం భద్రత కోసమే ప్రభుత్వం స్వస్త్ వారి స్వష్టక్ పరివారం అభియాన్ కార్యక్రమం చేపట్టిందని తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పోషణ మహా కార్యక్రమాన్ని సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులు వైద్యాధికారి డాక్టర్.సుజనా, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, బాలింతలు గర్భవతులకు పిల్లలకు బరువులు ఎత్తులు తీయడం టి.హెచ్.అర్ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యి రెండు సంవత్సరాల వరకు ప్రోటీన్లు క్యాల్షియం ఉండే ఆహారం వాడాలని తెలియజేశారు. వైద్యాధికారి డాక్టర్.కులదీప్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు..

వచ్చే నెల 2 వరకు ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం 'స్వస్థ నారి - శక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. మండల వైద్యాధికారి డా.రాజేంద్ర, వైద్యురాలు శ్వేతా ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు, సీఐ శివరాముడు, ఈఓఆర్డీ దివాకర్, ఎంఈఓ రమణప్ప హాజరయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు, బాలికలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఈ అభియాన్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అక్టోబర్ 2 వరకు ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం శిబిరాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, యువతుల కోసం ప్రత్యేక పరీక్షలు, రక్తపరీక్షలు, టీకాలు, పోషకాహార సలహాలు, మందులు ఉచితంగా అందజేయబడనున్నాయి.

రాష్ట్ర స్థాయి పోటీలకు గోరంట్ల విద్యార్థులు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గోన్నిరో కరాటే అకాడమీలో మాస్టర్ రాజేష్ కుమార్ దగ్గర శిక్షణ పొందుతున్న తేజ కాలేజ్ విద్యార్థి హర్షద్ బాబా 78 కేజీ విభాగంలో ప్రధమ స్థానంలో నిలిచాడు, అలాగే హేమంత్ కుమార్ వివేకానంద స్కూల్ విద్యార్థి 50 కేజీ విభాగంలో ప్రధమ స్థాయి సాధించి అనంతపూర్ ఆర్‌డిటి స్టేడియంలో నిర్వహించిన 69వ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025-26లో భాగంగా అనంతపూర్ జిల్లా తరుపున అండర్ 17 కేటగిరీలో స్టేట్ లెవెల్ కాంపిటేషన్స్‌కు ఎంపిక చేయబడ్డారని తెలిపారు, ఉమ్మడి అనంతపూర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నారని అభినందించారు.

సర్వసభ్య సమావేశానికి అధికారుల డుమ్మా

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాధమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి వివిధ విద్యుత్ శాఖ, పట్టు పరిశ్రమ, పశువైద్య శాఖ, ఆరోగ్యశాఖ తదితర కీలక శాఖల అధికారులు డుమ్మాకొట్టడం పట్ల ప్రజాప్రతినిధులు అసహన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని... ఆరోగ్య శాఖ అధికారులు సర్వసభ్య సమావేశానికి రాకపోవడం ఏమిటని ఎంపీడీవో కేశవరెడ్డిని ప్రజాప్రతి నిధులు నిలదీశారు. ఎంపీడీవో మాట్లాడుతూ తదుపరి సమావేశానికి హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహశీల్దార్ శ్రీధర్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, జడ్పిటిసి భూతరాజు, రాంభూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 18, సెప్టెంబరు 2025

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు అలం వెంకట నరసా నాయుడు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని అన్నారు

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని షాప్ నెంబర్ 35 లో స్మార్ట్ రేషన్ కార్డులు నార్పల జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ నాయకులు బుధవారం పంపిణీ చేశారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరుగాంచిన విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు బుధవారం స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన కార్యక్రమంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ జీవిత విశేషాలను విశ్వకర్మ తత్వాన్ని అందరూ అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. కళాశాల సిబ్బంది తిరుపతయ్య, దుర్గాప్రసాద్, రవికుమార్ విజయకుమార్, శ్రీనివాసులు రామాంజనేయులు, చంద్రశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారంఘనంగా నిర్వహించారు. రుక్మిణీ పాండు రంగస్వామి ఆలయం వద్ద విశ్వకర్మ చిత్రపటాన్ని ఉంచి, విశేష పూజలు జరిపించారు. ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యావాహచన, కంకణధారణ, అఖండ జ్యోతి ప్రజ్వలన, బ్రహ్మమహా కలశస్థాపన, గాయత్రి విశ్వకర్మ ఆవాహన బ్రహ్మ కలశ పూజ, పంచామృతాభిషేకం చేశారు. సాయంత్రం చిత్రపటంతో ట్రాక్టర్లో ఊరేగించారు.

రైతు సమస్యలు తీర్చేందుకే పొలం పిలుస్తోంది..

విశాలాంధ్ర-ఉరవకొండ: రైతు సమస్యలను తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం వెలిగొండ గ్రామాన్ని సందర్శించి రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంక్షేమ పథకాలతో పాటు వేరుశనగ, ఆముదం, కంది, మొక్కజొన్న, మిరప, పప్పు శనగలాంటి పైర్లలో వచ్చే చీడపీడల గురించి వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేశేపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర- నార్పల : మండల పరిధిలోని కేశేపల్లి గ్రామంలోని సిడిపిఓ భారతి ఆదేశాల మేరకు పౌష్టికార మాసోత్సవాలు బుధవారం ప్రారంభించారు. సూపర్వైజర్ సునాలిని మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించు కోవచ్చని వ్యాధులకు దూరంగా ఉంచవచ్చునని చెప్పారు. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించడం ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం పిల్లలకు అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రామాంజినమ్మ, రాధమ్మ, నాగలక్ష్మి, గర్భవతులు పాల్గొన్నారు.

ప్రధాని పుట్టిన రోజున ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షన వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా నాగలింగేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి దేవాలయంలో నరేంద్ర మోదీ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిరుపేద కుటుంబం నుంచి ఉన్నత స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి, దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహాను భావుడు ప్రధాని నరేంద్ర మోదీ అని.. ఆయన ఆయురారోగ్యాలు మంచి శక్తి ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థించారు. జిల్లా ఓబీసీ మోర్చా మురళీకృష్ణ, కృపాకర్ దండే చంద్రశేఖర్. ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు వేణుగోపాల్, జక్క లక్ష్మణ్, కాలవ జనార్ధన. పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ప్రభుత్వ పాఠశాలల్లోమెరుగైన విద్యా బోధన జరుగుతోందని, విద్యా సంబంధ వసతులు మెరుగుపడ్డాయని ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉద్యహాళ్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి పాఠశాలకు రాకపోవడానికి కారణాలను తల్లిదండ్రులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సక్రమంగా పంపాలని సూచించారు.

ఆరోగ్యమైన మహిళ సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర-తాడిపత్రి: ఆరోగ్యమైన మహిళా సమాజమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని సిడిపిఓ సాజిదా బేగం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుమన్, యశస్వరి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని టైలర్స్ కాలనీ, పాతకోట ఆరోగ్య కేంద్రాలలో ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఓ సాజిదా బేగం, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సుమన్, యశస్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు పోషణ్ మాసం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ పోషణ మాసం ముఖ్య ఉద్దేశం మహిళల్లో స్థూలకాయం నివారణకు, చక్కెర, నూనె వినియోగం తగ్గించాలని, పిల్లలకు బాల్య దశ సంరక్షణ విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, పోషణ సంరక్షణ, పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం తదితర విషయాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఆరోగ్యవంతమైన మహిళ, శక్తివంతమైన కుటుంబానికి పునాది వేయడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషన్ మాసం కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ హుస్సేన్ భాష, హాజీవలి భాష, శ్రీమతి ఫైజోన్, సూపర్వైజర్స్ శ్రీమతి ఉమాదేవి, శ్రీమతి రామలక్ష్మి శ్రీమతి లక్ష్మీదేవి ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీమతి పల్లవి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణీ పాండురంగస్వామి దేవాలయంలో బుదవారం ఏకాదశి పూజలు విశేషంగా జరిగాయి. రుక్మిణి పాండురంగస్వామికి వేకువ జామున సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, అష్టోత్తర జరిపించిన అనంతరం విశేష పుష్పాలకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో శ్రీవారి పల్లకి సేవ నిర్వహించారు. బొమ్మనహాళ్లో శ్రీపాండురంగస్వామి, వెంకటేశ్వరస్వామి, సత్యనారాయణ ఆలయాల్లో ఏకాదశి పూజలు చేశారు.

యూరియా కోసం బారులు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని పి.బ్యాడిగేరా గ్రామంలో బుధవారం రైతు సేవ కేంద్రం వద్ద పంపిణీ చేసిన యూరియాకు ఎక్కువమంది రైతులు బారులు తీరారు. అధిక సంఖ్యలో వచ్చిన రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర నిరాశతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. రైతు సేవా కేంద్రానికి కేవలం 280 బస్తాలు మాత్రమే రావడంతో యూరియాను అందించలేకపోయారు. ఒక్కొక్క రైతుకు ఒక బస్తా చెప్పిన పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రైతులు సాగు చేస్తున్న పంటలకు యూరియా అవసరం కాగా ప్రభుత్వం నుంచి అరకొరగా యూరియా రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది.

అంతరాష్ట్ర వాల్మీకి కోఆర్డినేటర్ మంజునాథ్‌కు సన్మానం

విశాలాంధ్ర - అగళి : అనంతపురంలోని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల తన నివాసంలో అంతర్రాష్ట్ర వాల్మీకి కోఆర్డినేటర్ మంజునాథ్ కు ఘన సన్మానం చేశారు. మంజునాథ్ అంతర్రాష్ట్ర కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ మహర్షి వాల్మీకి బోయ సంఘం ఘనంగా సత్కరించారు వాల్మీకి బోయుల ఎస్టీ పునరుద్ధరణ సమస్య పట్ల చర్చించారు.

మెడికల్ కాలేజీని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ పరిధిలోని నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని బుధవారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పరిశీలించి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ను పీపీపీ పద్ధతిన ప్రైవేట్ శక్తులకు ఇవ్వాలని చూస్తున్నది. 2023 లో గత ప్రభుత్వం ప్రారంభించి సుమారు 30 కోట్ల వరకు ఖర్చు పెట్టింది ఇంత ఖర్చు పెట్టి ప్రైవేట్ వారికి ఇవ్వాలసిన అవసరం ఏముంది తక్షణమే కూటమి ప్రభుతం, ప్రైవేటికరణను విరమించు కోవాలి.ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవసరం చాలా వుంది. ఎందుకంటే కోవిడ్ వచ్చి నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజిలే ప్రజలను ఆదుకున్నాయి. 300కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసి, వెనుక బడిన ప్రాంతం, కొత్త జిల్లా, పెనుకొండలో సత్వరం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభించాలసిన అవసరం ఉంది.ప్రభుత్వ మెడికల్ కాలేజ్లలో ఫీజులు వుండవు, ప్రభుత్వం బాధ్యత వహించి సర్వీస్ ఇస్తుంది. ఇక్కడ మెడికల్ కాలేజీ వస్తే సూపర్ స్పెషల్టీస్ గుండె, మూత్రపిండం, మెదడుకు, నాడి వ్యవస్థకు సంబంధించిన బ్రాంచెస్ వస్తాయి పేద మధ్య తరగతి వారికి ఉపయోగ కరంగా ఉంటుంది. ప్రైవేట్ మెడికల్ కాలేజీ వస్తే ఫీజుల భారం పడుతుంది. ఆరోగ్యం అత్యంత ఖరీదై పోతుంది. ప్రభుత్వం బుద్ధి తెచ్చు కొని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్మించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. పాత పద్ధతి లోనే ప్రైవేట్ పరం చేసుకుంటూ పోతే ప్రజలనుంచి ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర, వెంకటరాముడు, నాగరాజు, చిరంజీవి, నరసింహులు, ఆనంద్ పాల్గొన్నారు.

మాటల్లో కోటలు.. చేతల్లో చుక్కలు

- కొరతలేదని చెబుతున్నా రైతులకు అందని యూరియా

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ఆరుగాలం శ్రమించే రైతుకు ఆది నుంచే కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఎరువులు అందక దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. పీఏసీఎస్‌లు, రైతుసేవా కేంద్రాల వద్ద అరకొరగా సరఫరా చేస్తున్న యూరియా కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఎరువుల కొరత లేదని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. బుధవారం మండలంలోని ఉద్దేహల్, శ్రీధర్ గట్టగ్రామంలో యూరియ కోసం రైతులు ఎగబడ్డారు. వర్షం పడుతున్న లెక్కచేయకుండా బారులు తీరారు. ఎరువుల కోసం వచ్చిన రైతులు మాట్లాడుతూ వేలాది ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. నాట్లు వేసిన 45 రోజుల్లో ఎకరానికి సుమారు 50 కిలోల చొప్పున రెండుసార్లు వేస్తుంటారు. సరైన సమయంలో యూరియా పైరుకు అందించకుంటే ఆ ప్రభావం దిగుబడులపై పడుతుంది. పంపిణీ కేంద్రాల వద్దకు సరకు తక్కువ రావడంతో అన్నదాతలు అధిక సంఖ్యలో ఎగబ డుతున్నారు. ఘర్షణలు జరగకుండా పోలీసుల సమీక్షంలో ఎరువులు పంపిణీ చేశారు. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా రైతులు పడిగాపులు గాశారు. ఆకలి దప్పికలతో రైతులు అల్లాడిపోయారు. పలుకుబడి ఉన్నవారికి ఎరువులు అందుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. రైతులకు సరిపడా ఎరువులు అందించాలని కోరారు..

ఓటు చోరీపై నేడు ఉరవకొండలో సంతకాల సేకరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: దొంగ ఓట్లు అరికట్టడానికి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఈసీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉరవకొండలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు వై.మధుసూదనారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీ, పిసిసి అధ్యక్షులు షర్మిల ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ దేశప్రజల ఓటు హక్కు కాపాడటం కోసం పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. భారతదేశ రాజ్యాంగం మనకు ఓటు హక్కు కల్పించిందని మన నాయకులను మనం ఎన్నుకొనే స్వేచ్ఛ ఇచ్చిందని ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఉందన్నారు.

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎలక్షన్ కమిషన్ నిర్వహించాలని కానీ ఎన్నికల సంఘం ప్రధాని మోడీ చేతిలో బంధి అయింది అన్నారు. సీబీఐ, ఈడి, ఇన్కమ్ టాక్స్, ఆర్‌బీఐ, స్టాక్ ఎక్స్ఛేంజ్ లాంటి అన్ని వ్యవస్థలు మోడీ గుప్పెట్లో ఉన్నాయని ఈ వ్యవస్థలన్నీ బీజేపీ కోసం పని చేస్తున్నాయన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీ కోసమే పని చేస్తుందని ఈ విషయాన్ని రాహుల్ గాంధీ దేశం ముందు బయటపెట్టారని తెలిపారు. ఈసీ బండారాన్ని కూడా దేశ ప్రజలకు కళ్లకు కట్టినట్లు రాహుల్ గాంధీ చూపించారని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమానికి ప్రజలందరూ కూడా సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. దశల వారి ఆందోళనలో భాగంగా బుధవారం ఉరవకొండలో విద్యుత్ కార్యాలయం ముందు ఉద్యోగులు భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏపీ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా విద్యుత్తు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అందువల్లే ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు జేఏసీ నేతలు తెలిపారు. నగదు రహిత వైద్యం అందించాలని, 1999 ఫిబ్రవరి 1 నుంచి 2004 ఆగస్టు 31 మధ్య చేరిన ఉద్యోగులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని దళారీ వ్యవస్థను రద్దు చేసి కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. మొత్తం 13 రకాల డిమాండ్లను పరిష్కరించాల్సి ఉందని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి దశల వారి ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 19, 20 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు 22న ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ కు మెమొరాండం సమర్పిస్తామని జేఏసీ నేతలు తెలిపారు.

అపరిచిత వ్యక్తులతో సంబంధాలు ఉండరాదు

విశాలాంధ్ర-ధర్మవరం: అపరిచిత వ్యక్తులతో సంబంధాలు ఉండకూడదని వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎల్పికేపురం ఏరియా నందు సిబ్బందితోపాటు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సమస్య ఆత్మక వ్యక్తుల ఇళ్లను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ప్రజలతో వారు మాట్లాడుతూ నూతన వ్యక్తులతో పరిచయాలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభాలు ఉండవని తెలిపారు. చర్చ పరిధిలోనే ప్రజలు జీవించాలని తెలిపారు. పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఏ సమస్య వచ్చినా సరే పోలీస్ స్టేషన్ కు సంప్రదించవచ్చునని తెలిపారు.

దేశ అభివృద్ధి ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశ అభివృద్ధి ప్రధానమంత్రి మోడీతోనే సాధ్యమవుతుందని రిటైర్డ్ కంటి వైద్యాధికారి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సంకారపు నరసింహులు , రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. అనంతరం వారు ప్రధానమంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 150 మంది రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిహెచ్ఓ మధుసూదన్ కూడా పాల్గొని ఈ కార్యక్రమం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా శుభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తిపేంద్ర నాయక్ తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోరంట్లలో రణభేరి ర్యాలీ

విశాలాంధ్ర-గోరంట్ల: రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు, సంబంధించిన విద్యారంగ సమస్యలు ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీ నుండి 19 తేది వరకు నిర్వహించే రణభేరిని కార్యక్రమం నిర్వహిస్తున్నారు,బుధవారం రణభేరిలో భాగంగా గోరంట్ల పట్టణం లో ఆర్థిక, విద్యారంగ సమస్యలపై జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన రణభేరి కార్యక్రమం లో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మి రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ , జిల్లా కార్యదర్శి కిష్టప్ప గోరంట్ల మండల అధ్యక్షులు మురళి పాల్గొని రణభేరి ని మ్రోగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క డి.ఏ. కూడా ఇవ్వకపోగా వేలకోట్ల ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ఏర్పడిందని, కాబట్టి వెంటనే 12 వ పి ఆర్ సి ని నియమించి 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని కోరారు, బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని విమర్శించారు.

దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-పామిడి: వికలాంగుల హక్కుల చట్టం తెలుగు అనువాదం పుస్తకాన్ని పామిడి పట్టణంలోని పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సిఐ యుగంధర్, తహసీల్దార్ షర్మిల చేతులమీదుగా పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల చాలాచోట్ల అనేక దాడులు, దౌర్జన్యాలు మహిళా వికలాంగుల పట్ల అత్యాచారాలు వంటివి ఎక్కువ జరుగుతున్నాయని, వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ కట్టి కేసు నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

దోమలు వృద్ధి చెందకుండా చర్యలు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. బుధవారం సాయంత్రం రాప్తాడు పంచాయతీలో దోమల నివారణకు పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ స్ప్రేయింగ్ చేయించారు. దోమలను నివారించడానికి మీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, దోమతెరలను ఉపయోగించడం, కీటక వికర్షకాలు వాడటం, సరైన దుస్తులు ధరించడం వంటివి చేయవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రత దోమల వ్యాప్తిని తగ్గించడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రవి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించడంలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువు ప్రధాన రహదారులలో ఆక్రమణలను గత రెండు నెలల కిందట అధికారులు తొలగింపునకు శ్రీకారం చుట్టారు. పుట్టపర్తి రోడ్డు ధర్మవరం రోడ్డు పెనుగొండ రహదారులలో ఉన్న ఆర్ఎంబీ స్థలాల్లో ఉన్న అక్రమణాలు పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, రెవిన్యూ అధికారులు, పంచాయతీ అధికారుల, ఆధ్వర్యంలో జెసిబి హిటాచిలతో తొలగించారు. నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న సూర్య టవర్స్‌ను వారు పూర్తిగా కూల్చేశారు. మిగిలిన ఆర్ఎంబి స్థలాల్లో ఉన్న భవనాల యజమానులు వారు హైకోర్టుకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటున్నందున ఇప్పటికీ వాటి గురించి పట్టించుకున్న అధికారులు లేరు. సత్య సాయి బాబా జన్మదినోత్సవానికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది అయితే కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ఈ పనులను ముందుకు తీసుకెళ్లడం లేదు. కొంతమంది వ్యక్తులు తమ భవనాలనేమో తొలగించారని మిగిలిన వాటిని ఎందుకు తొలగించలేదని ప్రశ్నిస్తున్నారు వాటిని తొలగించుకుంటే ప్రజలతో కలిసి ధర్నా నిర్వహిస్తా మన్నారు. ఈ విషయంపై ఆర్ఎంబి జేఈ మున్నూరు స్వామి, వివరణ కోరగా. ప్రస్తుతము ఆక్రమణలు తొలగించిన ఒక కిలోమీటర్ వరకు రోడ్డు వేయడానికి నిధులు మంజూరు అయచ్చాయని తెలిపారు.

అక్టోబర్ 19న ధన్వంతరి జయంతోత్సవం

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: ధన్వంతరి జయంతోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం ఉమ్మడి నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతిభావంతులైన పది,ఇంటర్ విద్యార్థులకు నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 19 అనంతపురంలోని జయమానెమ్మ కళ్యాణ మండపంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు వెంకటరంగయ్య, గౌరవాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారులు శివప్రసాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి విజయనగరం నాగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్టీసీ శ్రీనివాసులు ఒక ప్రకటన లో తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన వారు మార్క్ లిస్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి, ఎం శ్రీనివాసులు ఆర్టీసీ, డోర్ నెంబర్ 18-1-406 వేణుగోపాల్ నగర్ ఓల్డ్ టౌన్ అనంతపురం పిన్ కోడ్ 515005, సెల్ నెంబర్ 9441222874 చిరునామాకు ఈనెల 30వ తేదీ లోపు పంపించాలని వారు కోరారు. ప్రోత్సాహాలకు సంబంధించిన పోస్టర్లు బుధవారం విడుదల చేశారు.

మహిళలకు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-శెట్టూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో "స్వస్థ నారీ శక్తివంతమైన కుటుంబం అభియాన్" కార్యక్రమం బుధవారం నిర్వహించారు వైద్యాధికారి డా.నిఖిత సందర్భంగా మాట్లాడుతూ అభియాన్ లో భాగంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు యాంటినేటల్ చెకప్, రక్తపోటు, షుగర్, కంటి, చెవు ముక్కు,దంత పరీక్షలు, రక్తహీనత (అనీమియా), క్షయవ్యాధి, పరీక్షలు నిర్వహిస్తాం. అదేవిధంగా నోటి, స్తన, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, రోగనిరోధక టీకాలు, టెలీమెడిసిన్ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి తెలిపారు.అంతేకాకుండా పోషకాహారం ప్రోత్సాహం, రుతుక్రమ పరిశుభ్రత, స్థానిక ఆహార పదార్థాల వినియోగం, ఊబకాయం తగ్గింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు తెలిపారు. మలేరియా దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు మరియు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు "దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. వీటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇంటి చుట్టూ నిల్వ నీరు లేకుండా చూడాలి, ట్యాంకులు, డబ్బాలు మూతలతో ఉంచాలి, వారానికి ఒకసారి డ్రై డే పాటించాలి" ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి, సూపర్వైజర్ మునియమ్మ, ఎం ఎల్ హెచ్ పి ఇంద్రజ,అఖిల, ద్రాక్షాయిని హెల్త్ అసిస్టెంట్ లు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులునిట్టూరు గ్రామంలో యూనివర్సల్ ఇమినైజేషన్ ప్రోగ్రాం లో భాగంగా గర్భవతులకు బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గ్రామంలోని ప్రజలకు తెలియజేశారు. అనంతరం చిక్కేపల్లి గ్రామంలో మురికి కాలువలలో నీరు నిలబడిన చోట తినోపాస్ స్ప్రే చేయించారు. గ్రామ ప్రజలకు డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ చికెన్ గునియా విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎం నరస్వతి ఆశా కార్యకర్తలు రాజేశ్వరి నాగేశ్వరి రమాదేవి పాల్గొన్నారు.

జర్నలిస్టుల నూతన కమిటీకి సన్మానం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని జర్నలిస్టుల నూతన కమిటీని ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ కృష్ణం మహేష్ లు బుధవారం సాయంత్రం జర్నలిస్టులను శాలువాతో సన్మానించారు. అధికారులకు ప్రజలకు నిలిచి అభివృద్ధికి పాత్రికేయులు పెద్దపీట వేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలొ ముదిగుబ్బ మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల పాటు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - అగళి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నేటి నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే శిబిరాల్లో పోషణ మా సోత్సవం కార్యక్రమంలో భాగంగా గర్భవతులు బాలింతలు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్ శివానంద, జడ్పిటిసి ఉమేష్ లు తెలిపారు. అదేవిధంగా స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలోనూ అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తారని కిశోర బాలికలు కు ఆరోగ్య పరీక్షలు,మానసిక వైద్య సేవలు,ఆయుష్ సేవలు, రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్ తదితర వాటిని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మహిళలు బాలింతలు పిల్లలు ఉన్నవారు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ తిప్పేస్వామి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం.శేఖర్ ఆదేశాల మేరకు భారత ప్రధాని,విశ్వ గురువు నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ నారాయణ, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, వడల చంద్ర శేఖర్ రెడ్డి, డైరెక్టర్ పూల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు,కేక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ కన్వీనర్, హస్త కళలు డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, అశ్వర్థ రెడ్డి, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి, బీరే వేణు గోపాల్ రాయల్, జయరాం, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా,మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి, చైర్మన్ చందమూరి గోపాల్ రెడ్డి, నబీ రసూల్, దేవాంగం శ్రీనివాసులు, కురుబ మల్లికార్జున, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, టైలర్ లక్ష్మీ నరసు, బెల్లాల చెరువు చంద్ర, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, సురేష్, నరేంద్ర రాయల్, బీజేపీ నాయకులు వెంకట చలం, కల్యాణ్ కుమార్, శంకర, హరీష్, కుర్ర ఆంజనేయులు, అశోక్ నరేష్, రామాంజినమ్మ,లక్ష్మీదేవి, ముంతాజ్, లక్ష్మి, శాంతా పాల్గొన్నారు.